18వ (వ) సేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,29 సెప్టెంబర్ 2024



## డిమాండ్స్ పెరగకపోవడం వల్ల15 ఫైనాన్స్ నిధులు రాలేదు-ఎమ్మెల్యే ముప్పిడి




**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కొవ్వూరు పురపాలక సంఘానికి రావలసిన కోటి యాభై లక్షల రూపాయాలు రాకపోవడం బాధాకరమని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు పేర్కొన్నారు. శనివారం కొవ్వూరు పురపాలక సంఘ మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ భావన రత్నకుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముప్పిడి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ 2023 -2024 సంవత్సవరంలో కొవ్వూరు పురపాలక సంఘంలో పెరగవలసిన డిమాండ్స్ పెరగకపోవడం వల్ల15 ఫైనాన్స్ నిధులు రాలేదని తెలిపారు. కారణాలు ఏమైనా సంబంధిత నిధుల ఆగిపోవటం బాధాకరమని వాపోయారు. ఆ నిధులు వచ్చిఉంటే పట్టణం అంత సి.సి.రోడ్ లు అయ్యేవని అన్నారు. రాబోయే పుష్కరాలకు ప్రణాళిక బద్ధంగ పనిచేయాలనీ సూచించారు. ఉద్యోగస్తులు, కౌన్సిలర్ లు కలిసి కట్టుగా పనిచేసి పట్టణాన్ని సుందరవణంగా తీర్చిదిద్దాలని తెలిపారు.కొత్తగా ఏర్పడిన లేఔట్ లలో ప్రజలు నీటి సమస్యను ఎదుర్కుంటున్నారని నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ సూరపనేని చిన్ని పేర్కొన్నారు. పట్టణంలో వీధి లైట్లు వెలగకపోవడం వల్ల అంధకారంలో ప్రజలు పలు ఇబ్బందులకు గురి అవ్వుతున్నారని సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ కంఠమని రమేష్ కోరారు. గౌతమీనగర్ పోస్టుమార్టం రూమ్ వద్ద వున్నా తూర్పుగేట్ వల్ల పరిసర ప్రాంత ప్రజలు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని కౌన్సిలర్ పిల్లల మర్రి మురళి కృష్ణ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అజెండాలోని అన్ని అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.ఈ సమావేశంలో కౌన్సిలర్లు కమీషనర్ టి.నాగేంద్ర కుమార్, మేనేజర్ సాయి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డుపై అబద్ధపు ప్రచారాలు మానుకోవాలి

**– స్వార్థ రాజకీయాలకు శ్రీవారిని వాడుకోవడం దురదృష్టకరం**
**– రాష్ట్రంలో మత కలహాలు సృష్టించాలనుకోవడం బాధాకరం**
**– స్వామివారి ఆగ్రహం ప్రజలపై పడకూడదనే ప్రత్యేక పూజలు**
**– వైసీపీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జి వంగా గీతా విశ్వనాథ్**
**– వైసీపీ శ్రేణులతో కలిసి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**పిఠాపురం, మేజర్న్యూస్ :** పాలనలో వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకే కూటమి నేతలుడైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని పిఠాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ ఇన్చార్జ్ వంగాగీతా విశ్వనాథ్ విమర్శించారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పిలుపు మేరకు శనివారం ఉదయం పిఠాపురం పట్టణంలోగల శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం వంగా గీతా విశ్వనాథ్ మీడియాతో మాట్లాడుతూ... శ్రీవారి లడ్డూ విశిష్టతకు, తిరుమల పవిత్రతకు కూటమి నేతలు భంగం కలిగించారని కూటమి నేతలు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేయడంతో పాటు స్వామివారి ఆగ్రహంరాష్ట్రప్రజలపైపడకూడని ప్రార్థించామన్నారు.



రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక అన్నివ్యవస్థలను స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు. చివరకు కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని కూడా వాడుకోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రపంచమంతా వెంకటేశ్వరస్వామిని భక్తిశ్రద్ధలతో పూజిస్తారని, ఎంతో విశిష్టత ఉన్న తిరుమల లడ్డూపై దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. లడ్డూను స్వార్థ రాజకీయాల కోసం ప్రభుత్వం వాడుకున్నారని ప్రజలకు తెలిసిపోయిందని, అందుకే తిరుమల పర్యటనకు జగన్వెళ్తుంటే అడ్డంకులు సృష్టించారని తెలిపారు. ఇతర రాష్ట్రాలను నుంచితీసుకొచ్చిమతకలహాలు సృష్టించాలనుకున్నారని ఆరోపించారు.

ఇది ఎంతో బాధాకరం,అత్యంత హేయనీయమని అన్నారు. ఇందులో జనసేన,బీజేపీభాగస్వాములు కావడం దురదృష్టకం మన్నారు. చంద్రబాబు ఘోర అపచారం చేసిన నేపథ్యంలో స్వామివారి ఆగ్రహం ప్రజలపై పడకుండా ఉండాలనే ఆలయాల్లో పూజలు చేసినట్లు తెలిపారు. పాపాత్ములను శిక్షించాలని వేడుకున్నామన్నారు. డిక్లరేషన్ పేరుతో కుట్రలు చేశారని, వైఎస్ జగన్ సీఎం కాకముందు, సీఎం అయ్యాక కూడా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారని గుర్తు చేశారు. వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదాలు ఉండబట్టే తండ్రీకొడుకులైన వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్మోహన్రెడ్డిలకు బ్రహ్మోత్సవాల వేళ పట్టు వస్త్రాలు సమర్పించే భాగ్యం కలిగిందని అన్నారు. రాష్ట్రంలో 100 రోజుల పాలన పూర్తిగా వైఫల్యం చెందిందని, సూపర్ సిక్స్హామీలనుఅమలు చేయలేకపో యారని విమర్శించారు.పాలనలో వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికితిరుమలశ్రీవారిని చంద్రబాబువాడు కున్నారని అన్నారు.ఈ కార్యక్రమ ంలో నియోజకవర్గవైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తప్పు చేసి తిరిగి పాలాభిషేకాలు చేయడం హాస్యాస్పదం

**– కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు**



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి పై విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఇచ్చి దర్శనానికి వెళ్లడానికి వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి ఏమాత్రం ఇష్టం లేదని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం టిడిపి పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ క్రైస్తవ మతాన్ని అనుసరిస్తూ పైకి హిందువుగా చెప్పుకునే జగన్మోహన్ రెడ్డికి డిక్లరేషన్ ఫారంలో సంతకం పెట్టడానికి ఇబ్బంది ఏమిటి అన్నారు. కావాలని తిరుమల ప్రయాణం రద్దు చేసుకుని నోటీసులు ఇచ్చారని ప్రభుత్వం మీద కావాలని నిందలు వేస్తూ అబద్ధ ప్రచారం చేస్తున్నారన్నారు.లడ్డు తయారీలో కల్తీలు చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఏమీ తెలియనట్టు వైసీపీ నాయకులు వెంకటేశ్వరస్వామికి రాష్ట్రవ్యాప్తంగాపాలాభిషేకలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నిజంగా వాళ్ళు చేయవలసింది మేము తప్పులు చేసాం నాయనా క్షమించు అంటూ ఒప్పుకునిదేవుని వేడుకునే కార్యక్రమం చేయాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.

## "స్వచ్ఛత హీ" సేవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చినరాజప్ప



**పెద్దాపురంరూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘం పరిధిలో శనివారం స్థానిక కోర్టుల వద్ద గల ఎస్సీ కార్పోరేషన్ కాంప్లెక్స్ వద్ద స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చినరాజప్ప, రాష్ట్ర టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజప్ప మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, అలాగే ఇంటితో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి, ఎస్సీ కార్పోరేషన్ సిబ్బంది, టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, టిడిపి నాయకులు బేదంపూడి సత్యనారాయణ, మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది, సచివాలయ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ & బి డిఇగా కె.ఎస్.రాఘవరావు బాధ్యతలు స్వీకరణ

**– ముందుగా శ్రీ మరిడమ్మ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఆర్ & బి డిఇగా కె.ఎస్.రాఘు వరావు సాధారణ బదిలీలలో భాగంగా శనివారం బాధ్యతలు స్వీకరిం చారు. దీనికి ముందుగా పెద్దా పురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థా నం నందు డిఇ రాఘవరావు అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ వేదపండితులు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆర్ & బి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన డిఇ రాఘవరావును ఆర్ & బి ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు మరియు ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.పాపారావు మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు జెఇలు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు. అనంతరం ఇప్పటివరకు ఇక్కడ డిఇగా విధులు నిర్వహించిన అంబటి ప్రకాష్ను కొవ్వూరు సాధారణ బదిలీపై వెళుతున్న సందర్భంగా కార్యాలయ డిఇ, సూపరింటెండెంట్, సిబ్బంది సన్మానించినవారిలో ఉన్నారు.

## తిరుపతి లడ్డుపై అసత్య ప్రచారం తగదు

– మాజీ ఎమ్మెల్యే తలారి



కొవ్వూరు, మేజర్ న్యూస్ : తిరుపతి లడ్డుపై అసత్య ప్రచారం తగదని వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తలారి వెంకటరావు పేర్కొన్నారు. పార్టీ పిలుపు మేరకు పాపా ప్రక్షాళనలో భాగంగా కొవ్వూరు పట్టణంలోని బసివిరెడ్డి పేటలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించి 108 కొబ్బరి కాయలు కొట్టారు. ఈ సందర్భంగా తలారి వెంకటరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసత్యాలను సత్యాలుగా ప్రచారం చేయడం తగదని అన్నారు. 2014 నుండి19 వరకు రాష్ట్రంలో 30 దేవాలయాలను కూల్చిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 5,333 దేవాలయాలను డొనేషన్ల లతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అర్చకుల జీతాలు ఐదువేల నుండి 15,500 చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దొరుకుతుందన్నారు. అర్చకులకు అర్చకత్వాన్ని వంశపారంపరంగా నిర్వహించుకోవచ్చని తెలిపిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివ రామ కృష్ణ , మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్న కుమారి, నాయకులు కంఠమని రమేష్, దేవగుప్తాపులక్ష్మణరావు, బత్తి నాగరాజు,గంధం సాయి, రుత్తల భాస్కరరావు, పాలపాల సూర్య చంద్రరావు, చిట్టూరి అన్నవరం, మద్దిపట్ల గీతావాణి,అంకోలు లీలా పద్మ ,వేంద్ర సూరిబాబు, మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

**– వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ**




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ స ం ద ర ్ భ ం గ ా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,32,730/-, అన్నదాన విరా ళాల ద్వారా రూ.62,915/-లు, కేశఖండన ద్వారా రూ.7,880/-, తులాభారం ద్వారా రూ.600/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.25, 035/- మొత్తం రూ.2,29,160/-లు స్వామివారికి ఆదాయం రావ డం జరిగిందని తెలిపారు. స్వామివారిని వేదపండితుల ఆధ్వర్యంలో పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి గోపాలాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్చంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జాతీయవాదాన్ని వినిపించిన మహెూన్నత వ్యక్తి గుర్రం జాషువా



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** సమాజంలో ఉన్న రుగ్మతలపై పోరాడి తన అభ్యుదయ కవితలతో జాతీయవాదాన్ని వినిపించిన మహెూన్నత వ్యక్తి గుర్రం జాషువా అని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక ఎల్ఐసి సెంటర్లోని గుర్రం జాషువా 129వ జయంతి కార్యక్రమాన్ని దళిత నాయకులు పెనుమాక జయరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పలువురు జాషువా విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కుల వివక్షతకు దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి జాషువా అన్నారు. సమసమాజ నిర్మాణం కోసం పోరాడిన తెలుగు దళిత కవిత్వానికి 'ఆదికవి'గా పేరుగాంచిన నవయుగ కవిచక్రవర్తి జాషువా అన్నారు. ఆయన రచనలు గబ్బిలం,పరదేశి ఎంతో ప్రాచుర్యం పొందాయి అని అన్నారు. తిరుపతి వెంకట కవులచే గండపెండెరం తొడిగించుకుని ఎన్నో పురస్కారాలు పొందరన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంటమణి రామకృష్ణ, సురపనేని చిన్ని, బిజెపి నాయకులు రామచంద్రరావు, గోవర్ధనపు శ్రీనివాసరావు,ముప్పిడి రాజు, కే.సూర్యచంద్రరావు, ఎం.సత్యనారాయణ,జె. నాగేశ్వరరావు, వి.కాంతరాజు, గెల్లా కేశవ్, కాకర్ల సత్యంద్ర ఆర్డీవో ఆఫీస్ ఏవో మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## థియేటర్లను తనిఖీ చేసిన తహాశీల్దార్ వెంకటలక్ష్మీ




**పెద్దాపురం రూరల్,మేజర్ న్యూస్:** పెద్దాపురం పట్టణంలో ఉన్న సినిమా థియేటర్లను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ శనివారం తనిఖీ చేశారు. దీనిలో భాగంగా స్థానిక లలితా1, లలితా2 థియేటర్లను తనిఖీ చేసి థియేటర్లో టికెట్ రేట్లను, టికెట్ కౌంటర్ను, సిటింగ్, క్యాంటిన్, క్యాంటిన్లో రేట్లను, శానిటేషన్ను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఆర్ఐ వెంకటేష్, వీఆర్వో మణికంఠ, తదితరులు ఉన్నారు.

# ఆడపిల్లలకు రక్షణ కల్పిద్దాం..
## బాలికలను చదివిద్దాం.. మంత్రి కందుల దుర్గేష్



నిడదవోలు,మేజర్న్యూస్ : పిల్లలను ఉత్తమ పౌరులుగా సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక తాలూకా రైస్ మిల్లర్స్ ఫంక్షన్ హాల్లో జరిగిన "బేటి బచావో- బేటి పడావో" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, బాలల అక్రమ రవాణా నివారణ మనందరిపై ఉన్న బాధ్యత అన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై పిల్లలకి నేర్పాలని, ముఖ్యంగా మగపిల్లలకు అవగాహన కల్పించడం ద్వారా బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపు ఇచ్చారు. సోదరి భావంతో కూడిన బయట ఆడపిల్లలతో సత్ ప్రవర్తన కలిగి ఉండేలా చూసుకోవాలన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కట్టుబడి ఉండాలని కోరారు.బాలలు తమ ఇబ్బందులూ చెబుతుంటే వినాలని, వినని యెడల వారి హక్కులను హరించిన వారమౌతమని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.బాలల అక్రమ రవాణా నివారించడం, పౌష్టిక ఆహారం లోపం లేకుండా చూడడం మన బాధ్యత అని, ఇందుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు వారికీ అందజేయడం జరుగుతోందని తెలిపారు..బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన సామాజిక బాధ్యత మనందరిపై ఉందనీ మంత్రి కందుల దుర్గేష్ తెలియ చేశారు. విద్య విషయంలో అమ్మాయి అబ్బాయి అనే వివక్షా వలదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు కార్యక్రమం లో పాల్గొన్న మంత్రి వారికి సముచిత గౌరవన్ని ఇచ్చీ పోషిక ఆహార కిట్లు, చీరలు అందచేశారు. బాలిక వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందనీ మంత్రి పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన బాలికలకు వివాహం చేయాలన్నారు, అధికారులు చెప్పినట్లు అప్పుడే వారు పూర్తి స్థాయిలో మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని పేర్కొన్నారు. బాలికల విద్యను ప్రోత్సహించాలన్నారు. వారిని సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్ది, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం అవుదామని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్పిడి కే విజయ్ కుమారి, నిడదవోలు మున్సిపల్ కమిషనర్, తాసిల్దారు బి నాగరాజు నాయక్, స్థానిక అధికారులు ప్రజాభినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ జయసూర్యను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ ప్రశాంతి, జెసి చిన్నరాముడు





రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : శనివారం ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. జయసూర్య వారిని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందచేశారు. తూర్పు గోదావరి జిల్లా పర్యటన కు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ ఎన్. జయసూర్య వారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

## ఇసుక సరఫరా చేసేందుకు 2.0 వర్షన్ సాఫ్ట్వేర్ను డౌన్లోడ్ చేసుకోవాలి

**– జిల్లా స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూం ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణ**
**– డివిజన్ పరిధిలో కూడా బాధ్యత కలిగిన వ్యక్తి పర్యవేక్షణా తప్పనిసరి**
**– సాంకేతిక, పరిపాలన అంశాలపై శిక్షణా అందించడం జరిగింది**
**– కలెక్టరు పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ :** ఇసుక కార్యకలాపాలపై పారదర్శకత మరియు దృశ్యమానత ఉండాలనీ, అదే విధంగా పర్యవేక్షణ ద్వారా అక్రమ తవ్వకాలు నిరోధించడం, ఇసుక రవాణా , అనుబంధ లావాదేవీల విషయంలో ఖచ్చితత్వం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరు క్యాంపు కార్యాలయం నుంచి ఎపిఇసుక నిర్వహణ వ్యవస్థ , టెక్నికల్ స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రక్రియ పై ఆన్లైన్ ద్వారా నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో కలెక్టరు, జాయింట్ కలెక్టర్ లు దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో 9 ఇసుక రీచ్ ల ద్వారా ఇసుకను ప్రజలకు వినియోగదారులకు అందుబాటులోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 24న మార్గదర్శకాలను క్యారీ చేయడం జరిగిందన్నారు సాంకేతికపరమైన అంశాలు , రవాణా వ్యవస్థ తదితర అంశాలపై సూచనలను జారీ చేయడంతో పాటు, ఆన్లైన్ స్క్ ప్రక్రియపై సమగ్ర సమాచారాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సాంకేతి సిబ్బంది, ఇసుక రీచ్ లకు ఇన్చార్జిగా నియమించిన సిబ్బంది అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆన్లైన్లో ఇసుక కోసం పేర్లు నమోదు చేసుకున్న సందర్భం నుంచి వినియోగదారునికి సక్రమంగా ఇసుక చేరే వరకూ ప్రతి పాయింట్ వద్ద పర్యవేక్షణా, అనుసరించడం (ఫాలో అప్) ఉండాలన్నారు. వ్యక్తిగత అవసరాల కోసం వినియోగదారుడు కి రెండు ఆప్షన్ ఉన్నాయని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన రవాణా వ్యవస్థ లేదా స్వంత వాహనం ఏర్పాటు చేసుకునే సౌలభ్యం వుందన్నారు. ప్రతి వాహనానికి తప్పనిసరిగా జియో ట్యాగ్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇసుక సరఫరా చేసే క్రమంలో రీచ్ ల వారీగా కేటాయింపులు, వాహనం వివరాలు, కేటాయించిన తేది, సమయం, ఎప్పుడు వొచ్చింది, ఎక్కడికి చేరింది అన్న విషయాన్ని రీచ్ లకు నియమించిన ఇన్చార్జి మోనటరింగ్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. విధుల్లో భాగంగా రెండు షిఫ్టుల్లో 9 రీచ్ లకి 18 మందిని నియమించినట్లు తెలిపారు. మొదటి షిఫ్ట్ ఉదయం 8.00 నుంచి సా.4.00 వరకూ, రెండో షిఫ్ట్ సా.4.00 నుంచి అర్థరాత్రి 12 వరకు డ్యూటీలు కేటాయిస్తూ జాయింట్ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. డ్యూటీ మరే సమయంలో రికార్డులు అప్పగించే సమయంలొ అప్పటి వరకు జరిపిన లావాదేవీలు, ఓపెన్ స్టాక్, ముగింపు నిల్వ, ఏలాట్ చేసినా వరకూ సరుకు రవాణా వివరాలు నమోదు చేయాలన్నారు. ఈరోజు ఎన్నీ వాహనాలకు అనుమతి ఇవ్వడం జరిగింది, వాటిలో ఎన్ని డెలివరీ అయ్యయోతో, ఎవరైనా తీసుకోకుండా ఉంటే అందుకు కారణాలు తెలుసుకోవడం ముఖ్యం అన్నారు. జిల్లాలో 9 రీచ్ లలో ఇసుక రవాణా కు అనుమతులు జారీ చేశామని, మిగిలిన వాటికి మార్గదర్శకాలకు అనుగుణంగా అనుమతులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆలోగా ఆయా కేంద్రాలకు అవసరమైన లాజిస్టిక్స్ సమకూర్చుకోవాలని కోరారు.

ప్రతి ఇసుక రీచ్ వద్ద సి సి కెమెరాలు ఏర్పాటు చేసి, వాటిని కలక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చెయ్యాలని పేర్కొన్నారు. అదే విధంగా ఆర్డీవో కార్యాలయాల్లో కమాండ్ కంట్రోల్ రూమ్ కూడా అనుసంధానం చెయ్యాలని పేర్కొన్నారు. కలెక్టరేట్లో ఒక డిప్యూటి తహసీల్దార్ ను నియమించి పర్యవేక్షణ చేస్తున్నట్లు, అదే విధంగా ఆర్డీవో వ్యవస్థ ని సమకుర్చు కోవాలన్నారు. త్వరలో అందుబాటులోకి రానున్న మిగిలిన రీచ్ లలో కార్యకలాపాలు నిర్వాహణకు సంబంధించిన మానవ వనరులు,సాంకేతిక పరికరాల తో సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. సందేహాలు నివృత్తి కోసం మైన్స్ అధికారి తరపున సాంకేతిక అధికారులు అందుబాటులో ఉంటారని, అవసరమైతే ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఇంచార్జ్ ఆర్డీవోలు కేవిఎల్ శివ జ్యోతి, ఆర్ కృష్ణ నాయక్, జిల్లా మైన్స్ అధికారి ది ఫణీ భూషణ్ రెడ్డి, మైన్స్ అధికారి విష్ణున్ష్, ఎన్ ఐ సి అధికారి సతీష్, రీచ్ పాయింట్ల ఇన్చార్జిలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు ప్రత్యక్షంగా, వర్చువల్ ద్వారా హాజరైనారు.

# పల్లపు వీధి రామాలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** పల్లపు వీధి రామాలయం వద్ద శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించిన శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి, ఉత్సవాల్లో ప్రతిరోజు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ వరసిద్ధి వినాయకుని శోభాయాత్ర ఘనంగా నిర్వహించి, నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బిజెపి నాయకుడు పైల సుభాష్ చంద్రబోస్, శిడగం కన్నారావు నాయకుల ప్రోత్సాహంతో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వల్లపు వీధి రామాలయం శ్రీ వర సిద్ధి వినాయక ఉత్సవ మండపం వద్ద సుమారు 5000 మంది కి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# మన ఇల్లు - మన గౌరవంలో పాల్గొన్న కమీషనర్ పద్మావతి



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో స్థానిక అంబేద్కర్ భవన్ నందు శనివారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హౌసింగ్ ఏఇ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో మన ఇల్లు – మన గౌరవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పెషలాఫీసర్ మరియు పెద్దాపురం మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి పాల్గొని మాట్లాడుతూ లేఅవుట్‌లలో ఇళ్ళ లబ్దిదారులు మార్చ్ 31లోపులో త్వరితగతిన ఇళ్ళు నిర్మించుకోవాలని, అలాగే దానికి సంబంధించి హౌసింగ్ లబ్దిదారులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఇంకా ఇళ్ళ నిర్మాణం మొదలుపెట్టనివారు త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని, ఆమె తెలిపారు. అనంతరం లబ్దిదారులను లేఅవుట్ వద్దకు తీసుకువెళ్ళి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెప్మా సిఎంఎం జి.భ్రమరాంబ, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణ్, మెప్మా సిఓలు శ్రీదేవి, నర్గీస్, పలువురు లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.


సూర్య

తూర్పుగోదావరి

ఆదివారం, 29 సెప్టెంబర్ 2024




# సొంతింటితోనే గౌరవం.. ఆనందమయ జీవనం

**– 'మన ఇల్లు–మన గౌరవం' కార్యక్రమంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు**
**– మార్చి 2025 నాటికి గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోండి**
**– గృహ నిర్మాణ లబ్ధిదారులతో కమిషనర్ భావన**


**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఉండాలని, అప్పుడే జీవితం ఆనందంగా సాగుతుందని, ఇల్లు ఉంటే పెద్ద గౌరవమని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు అన్నారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించేందుకు గాను 'మన ఇల్లు–మన గౌరవం' పేరిట కాకినాడ నగరపాలక సంస్థ, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన లబ్ధిదారుల అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేసిన స్థలాల్లో ఎంతమంది ఇళ్లు నిర్మించుకున్నారు? ఎంతమంది నిర్మించుకోవాలి? ఎందుకు నిర్మించుకోవడం లేదు? ఇవన్నీ విషయాలను తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే అధికారులు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వం అందజేసిన స్థలంలో ప్రతిఒక్కరూ గృహ నిర్మాణాలను చేపట్టుకోవాలని సూచించారు. పీఎంఏవై పథకం ఫేజ్–1లో ఇల్లు పొందిన ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రూ.1.80 లక్షలు




అందజేయగా, కాకినాడ నగరంలో మెప్మా ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాల్లోని వారికి రెండు దఫాలుగా విడుదల చేసిన రూ.35 వేలతో పాటు రూ.70 వేలు రుణం కలిపి మొత్తం రూ.2.50 లక్షల మేరకు రుణం అందిందని, ఇక మిగిలిన స్వల్ప మొత్తం లబ్ధిదారుల వాటా వేసుకునిఇంటినిర్మాణాలను పూర్తి చేసుకోవాలన్నారు. ఇల్లు ఉంటే భవిష్యత్తుకు ఓ భరోసా ఉంటుందన్నారు. ఇల్లు కట్టుకునే వారు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఖర్చులు తగ్గించుకోవాలని, ముఖ్యంగా ఖరీదైన సెలఫోన్లు, పిల్లలకు ఖరీదైన బైకులు కొని ఇచ్చే బదులు ఆ డబ్బులు ఇంటి నిర్మాణానికి ఖర్చు చేసుకోవాలని సూచించారు. నగరపాలక సంస్థ కమిషనర్ భావన మాట్లాడుతూ.. ఇటీవల ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకాన్ని ప్రధాని నరేంద్రమోదీ కొత్త పథకాన్ని ప్రారంభించారన్నారు. పీఎంఏవై 1.0 లో మంజూరైన ఇళ్లకు సంబంధించి కేంద్రం విడుదల చేసే నిధులు మార్చి 2025 తర్వాత రావని, అందుకే లబ్ధిదారులు మార్చి నెల లోపు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. రాబోయే ఆరు నెలల్లోనే ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. పీఎంఏవై 1.0 లో స్థలాలు పొందినవారికి 2.0లో స్థలాలు రావని స్పష్టం చేశారు. సొంత ఇల్లు అందరికీ ముఖ్యమని దీనిపై దృష్టి సారించాలన్నారు. కొమరగిరి లేఅవుట్ చాలా మంచి స్థలమని, ఆ భూమి విలువ కూడా రాబోయే రోజుల్లో పెరగనుందని, అలాగే బీచ్‌కి దగ్గర ఉందని, త్వరలో బీచ్ ఆధునీకరణ పనులు కూడా జరగబోతున్నాయని లబ్ధిదారులు ఆలోచించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టుకోవాలని తెలిపారు.

కాంట్రాక్టర్లు కూడా ఇళ్లనిర్మాణానికి సిద్ధంగాఉన్నారని,లబ్ధిదారులు ఆలోచించాలన్నారు. ముందుగా గృహ నిర్మాణ సంస్థ పీడీ సత్యనారాయణ, ఈఈ వై.శ్రీనివాస్, డీఈ కేఎస్ఎన్ రెడ్డి, మెప్మా పీడీ ప్రియంవద, కాకినాడ నగరపాలక సంస్థ టీపీఆర్వో శైలజ తదితరులు గృహ నిర్మాణ లబ్ధిదారులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మెప్మాసిటీమిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు, గృహ నిర్మాణ సంస్థ ఏఈలు, డ్వాక్రా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తులసిపాక పిహెచ్‌సి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులు



**చింతూరు, మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని తులసిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఎస్ ఉదయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో, ఎర్రంపేట కస్తూరిబాయి స్కూల్‌లో వైద్య సిబ్బంది హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ వైద్య శిబిరాల్లో కొంతమంది విద్యార్థులు అనీమియా రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందని వైద్య అధికారి తెలియజేశారు. అలాగే కొంతమంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసారు. జ్వరంతో బాధపడుతున్న విద్యార్థులకు టెస్టులు చేసి మందులు ఇచ్చారు. జ్వరంతో ఉన్న విద్యార్థులను ఏరియా హాస్పిటల్ చింతూరుకు రిఫర్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, చేతులను పరిశుభ్రంగా తెలుసుకోవాలని, అలాగే ఎలర్జీ ఉన్నవారు ఒకరి దుస్తులు మరొకరు వేసుకోకూడదని, ఎవరు దుప్పటి, టవళ్లు, సబ్బులు వారే వాడుకోవాలని సూచించారు. కొంతమంది విద్యార్థులకు గొంతు నొప్పి వాపు ఉండడం జరుగుతుందని, వేడిచేసిన నీళ్లు ఉప్పు కలుపుకొని నోటిలో పోసుకుని పుక్కిలించి ఉయ్యాలని, అలాగే విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి ఆహారం ఎక్కువగా తీసుకోవాలని ముఖ్యమైన సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే కంటికి సంబంధించిన ఆప్తాల్మిక్ కిషోర్ ఐ స్క్రీనింగ్ కూడా చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఉదయ్ కుమార్ రెడ్డి, ఎంపిహెచ్‌సిఓ సి.హెచ్.వెంకటేశ్వరరావు, పి.సరోజిని, గంగరాజు, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

## ఆత్రేయపురం సబ్ రిజిస్ట్రార్‌గా రత్న కుమార్



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం సబ్ రిజిస్ట్రార్‌గా యం.రత్నకుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన అమలాపురం నుండి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు పనిచేసిన రిజిస్టర్ జయరాజు ఏలూరు జిల్లా కానుమోలు రిజిస్ట్రార్‌గా వెళ్లారు. ఈ సందర్భంగా రత్నకుమార్ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల ప్రజలకు రిజిస్ట్రేషన్ పరంగా ఎటువంటి ఇబ్బందులు కలపకుండా చూసుకుంటానని తెలిపారు.

## చట్టి మసీదు నిర్మాణానికి 50 వేలు ఆర్థిక సాయం చేసిన జమాల్ ఖాన్




**చింతూరు, మేజర్ న్యూస్ :** చట్టి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మసీదు నిర్మాణానికి గాను తన వంతు సాయంగా వైద్యులు, జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్‌ఖాన్ చట్టి ముస్లిం సహోదరులకు 50 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, ఉత్తమ అలవాట్లు, దయాగుణం, దానగుణం, సహనం వంటి మంచి గుణాలను మనుషులకు అందించే ఒక మంచి గ్రంథాలయం, నడవడికను మార్చి దైవం వైపు మనిషిని నడిపించే ఒక దేవాలయం మసీదు అని ఆయన తెలిపారు. మసీదు నిర్మించి అందులో ప్రతిరోజు 5 పూటల నమాజు చదివినప్పుడే మనం నిర్మించుకున్న మసీదుకు విలువ విశిష్టతలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరు ముస్లిం సహోదరుడు నమాజ్ ప్రార్ధనలకు హాజరై తన వంతు కర్తవ్యం గా మసీదు అభివృద్ధి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెకె సిటి ట్రస్ట్ కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్, చట్టి గ్రామస్తులు చాంద్ పాషా, అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి లడ్డూను అవమానించిన చంద్రబాబు హిందువులందరికీ క్షమాపణ చెప్పాలి

**– పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష కాదు పశ్చాత్తాప దీక్ష చేయాలి**
**– మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి శ్రీవారి లడ్డు వివాదంలో చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు ఆదివారం వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గి రెడ్డి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ముందుగా కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో దర్శనం చేసుకుని అక్కడినుండి తిరుపతి నుండి తీసుకువచ్చిన లడ్డూలను తల మీద పెట్టుకుని వెంకటేశ్వర స్వామి గుడి మాడవీధుల్లో ఒక ప్రదక్షిణ చేసి అనంతరం స్వామివారిని దర్శించుకుని ఆలయం బయట మీడియా సమావేశంలో పాల్గొన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు తన100 రోజుల పాలనలో చేసిన తప్పులు కప్పిపుచ్చుకునేందుకు శ్రీవారి లడ్డుపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు అని మండపడ్డారు.

మీరు సిట్ అంటే కూర్చునే స్టాండ్ అంటే నించునే సిట్‌తో విచారణ చేయించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. శ్రీవారి లడ్డుపై మీకు నిజంగా అంత చిత్తశుద్ధి ఉంటే ఈ లడ్డు వివాదాన్ని సిట్టింగ్ జడ్జితో దర్యాప్తు జరిపించాల్సిందిగా కోరారు. ఇకపై దుష్ట రాజకీయాల ఆపి హిందువులందరికీ క్షమాపణ చెప్పాలని కోరారు. ఆయన వెంట వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, పాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన 'అడ్వాన్సెస్ ఇన్ మెటీరియల్స్ & మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెసస్" వర్క్‌షాప్





కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం సెమినార్ హాలు నందు ఏఐసిటిఈ ప్రాయోజితంతో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'అడ్వాన్సెస్ ఇన్ మెటీరియల్స్ & మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెసస్" అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న వర్క్‌షాప్ శనివారం సాయంత్రంతో ముగిసింది. వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమానికి హైదరాబాద్‌లోని డిఎంఆర్ఎల్ మాజీ డైరెక్టర్ & ఎన్ఐటి వరంగల్ ప్రొఫెసర్ డా.జి.మధుసూదనరెడ్డి గారు ముఖ్యఅతిథిగా విచ్చేయగా గౌరవ అతిథులుగా యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్) ప్రొ.ఎం.స్వరూపారాణి, వైస్ ప్రిన్సిపాల్ (అకడమిక్స్) ప్రొ.జివిఎస్ఆర్.దీక్షితులు విచ్చేశారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.డి.లింగరాజు కార్యక్రమానికి అధ్యక్షత వహించగా డా.వి.జయప్రసాద్ సమన్వయకర్తగాను, డా.వి.కళ్యాణ మనోహర్ సహ–సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి డా.జి.మధుసూదనరెడ్డి క్షిపణులు, రక్షణ విభాగం, నానో టెక్నాలజీ, ఏరోస్పేస్ తదితర రంగాలలో మెటీరియల్స్‌ను ఏవిధంగా వినియోగించడం జరుగుతుందో వివరించారు. మెటీరియల్స్ మరియు మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్‌లకు సంబంధించి అనేక అంశాల పట్ల మూడు రోజుల పాటు రీసోర్స్‌పర్సన్‌లు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇటువంటి వర్క్‌షాప్‌లను మరిన్ని చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులు మెరుగైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే అధ్యాపకులు బోధనలో వినూత్న పద్ధతులను అవలంభించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఇటువంటి వర్క్‌షాప్‌ల ద్వారా అధ్యాపకులలో పోటీతత్వం పెంపొందుతుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్) ప్రొ.ఎం.స్వరూపారాణి మాట్లాడుతూ స్థానిక భాషలలో ఇటువంటి వర్క్‌షాప్‌లను నిర్వహించడం వలన విద్యార్థుల నుండి అధ్యాపకుల వరకు అందరికీ సులభరీతిలో అర్థమవుతుందన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడంలో ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ (అకడమిక్స్) ప్రొ.జివిఎస్ఆర్.దీక్షితులు మాట్లాడుతూ యుసిఇకె మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధనాభివృద్ధిలో ముందుందన్నారు. మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ అనేది ఇంజనీరింగ్‌లో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈ వర్క్‌షాప్‌ను సద్వినియోగపర్చుకున్న అందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు. అనంతరం వర్క్‌షాప్‌నకు హాజరైన అధ్యాపకులకు, రీసెర్చ్ స్కాలర్లకు, ఎంటెక్ విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐటి వరంగల్ నుండి ప్రొ.ఎన్.కిషోర్‌బాబు, ప్రొ.టి.మహేష్ కుమార్, జెఎన్‌టియుకె డైరెక్టర్‌లు, విభాగాధిపతులు, రీసోర్స్‌పర్సన్‌లు, జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలల అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్‌లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ ఏఈగా సాయి ప్రసన్న



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం ఇరిగేషన్ ఏఈగా వెన్న మాధవ సాయి ప్రసన్న బాధ్యతల స్వీకరణ ఈయన పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఎప్పటి వరకు పనిచేసిన ఏఈ పిల్లా సత్యనారాయణ రాజమహేంద్రవరం సబ్ డివిజన్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ప్రసన్న మాట్లాడుతూ ఇరిగేషన్ పరంగా సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## జిజిహెచ్‌లో స్కానింగ్ సేవలు, అర్థో ఇంప్లాంట్స్ సరఫరా కోసం దరఖాస్తులు స్వీకరణ

**– దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ అక్టోబర్ 18**
**– జీజీహెచ్ సూపరింటెండెంట్ డా ఎమ్ లక్ష్మీ సూర్యప్రభ**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాజమండ్రి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎన్.టి.ఆర్ వైద్య సేవా పథకం ద్వారా వైద్యం పొందు పేషెంట్లకు కావలసిన పలు రకాల స్కాన్నింగ్ సేవలను అందించుటకు రాజమహేంద్రవరం నందు గల అర్హత గల స్కాన్నింగ్ సెంటర్ల నుండి , అదేవిధంగా అర్థో విభాగానికి కావలిసిన ఆర్తో ఇంప్లాంట్స్ ను సప్లయ్ చేయుటకు అర్హత కలిగిన సంస్థలు నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనదని రాజమహేంద్రవరం ప్రభుత్వ టీచింగ్ జనరల్ హాస్పిటల్ అదనపు డిఎంఇ & సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. లక్ష్మీ సూర్య ప్రభ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మిగిలిన వివరములకు జిల్లా ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి , రాజమహేంద్రవరం నందు ఈనెల 30 వ తేదీ నుండి అక్టోబర్ 18వ తేదీ వరకు అన్ని పని దినములలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 05:00 గంటల సంప్రదించగలరని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని వివరములకు జిజిహెచ్ మేనేజర్ ఫోన్ నెంబర్ ను కార్యాలయ పని వేళల్లో 9491040295 సంప్రదించగలరని పేర్కొన్నారు.

# గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ఏవి?

**– జ్యుడీషియల్ కోర్టు మెజిస్ట్రేట్ అసంతృప్తి**



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన సంక్షేమ గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో గిరిజనవిద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంపై రంపచోడవరం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఇన్చార్జి మెజిస్ట్రేట్,మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పి.బాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వులు మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో రాజమండ్రి మేజిస్ట్రేట్, రంపచోడవరం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఇన్చార్జి మెజిస్ట్రేట్ మండల న్యాయసేవాదికార సంస్థ చైర్మన్ పి.బాబు రంపచోడవరం గురుకుల బాలికల కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం అక్కడ విద్యార్థులకు అందుతున్న ఆహార పదార్థాలు గురించి, బోధన తీరు, మౌలిక సదుపాయాలు పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యం కోసం ఎక్కువ మొత్తంలో నిధులు ఖర్చు పెడుతున్నా ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు విషయంలో సరిగా అందించడం లేదని, తక్షణమే విద్యార్థులకు త్రాగునీరు, మౌలిక సదుపాయాలు, మరుగుదొడ్లు సహా అన్ని ఏర్పాట్లు చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. అలాగే రోగాలు ప్రబలకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటూ వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని మెజిస్ట్రేట్ హెచ్చరించారు. కళాశాల యాజమాన్యానికి తమవంతు సహాయంగా హాస్టల్ వసతి గదుల్లో, హాస్టల్ ప్రాంగణంలో అవసరమైన లైట్లు అందజేస్తామన్నారు.

# 'ఐసీడీఎస్' శాఖలో సమస్యలు పరిష్కరించాలి

**– సూపర్వైజర్ల సంఘం సమావేశం**




**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ఐసీడీఎస్ కార్యాలయం ఆవరణలో ఏపీ ఈవో సూపర్వైజర్ల సంఘం రంపచోడవరం డివిజన్ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఏపీ ఎంప్లాయిస్ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సూపర్వైజర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.ప్రకాష్ కుమారి అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐసీడీఎస్ అసోసియేషన్ సంఘం అధ్యక్షులు బి శ్రీకాంత్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 26 జిల్లాలలో సూపర్వైజర్ల సంఘం ఎన్నికలకు కృషి చేస్తున్న రాష్ట్ర నాయకులను అభినందించారు. కొత్త ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దసరా కానుకగా ఐఆర్ ను విడుదల చేయాలని, అలాగే ప్రభుత్వానికి ఇప్పటికే సమర్పించిన అనేక ఐసీడీఎస్‌శాఖ సమస్యలను, ఆర్జీలను పరిష్కరించాలని, ఏజెన్సీ ఉద్యోగులకు బదిలీల్లో ప్రాముఖ్యత ఇచ్చివారికుటుంబాలకు దగ్గరగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగులందరికీ సంఘం అందుబాటులో ఉంటుందని విజయవాడ ఉద్యోగ భవన్ అయోధ్య నగర్లో ఒక విభాగంలో రాష్ట్ర ఐసీడీఎస్ సంఘం కార్యాలయం ఏర్పాటు చేశామని,అందరికీ అందుబాటులో ఉంటామని తెలిపారు ఈ సమావేశంలో ప్రకాష్ కుమారి మాట్లాడుతూ సూపర్ వైజర్లసమస్యలు పరిష్కరించాలని, మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో జీతం బిల్లులు నేరుగా ట్రెజరీ కి వెళ్లే పాత పద్ధతిని పునరుద్ధరించాలని కోరారు. ప్రతీనెలా జీతాలు ఆలస్యం అవుతున్నాయని, ఐటిడిఏ అధికారులు చొరవ చూపాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో కార్యాలయం భవనాలు దుస్థితి గమనించి రిపేర్లు,ఆధునీకరణ చేయాలని కోరారు. అంగన్వాడీ సిబ్బందికి కార్యాలయం సిబ్బందికి టాయిలెట్ సదుపాయాలు,సమావేశం హాలు లేకపోవడంపై అధికారులు, ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే కొన్ని జిల్లాల సూపర్వైజర్ల సంఘం ఏర్పాటు చేశామని, త్వరలోనే 26 జిల్లాలు పూర్తిచేసి రాష్ట్ర మహాసభను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ డివిజన్ కు సంబంధించి సూపర్వైజర్ల సంఘాన్ని ఎన్నుకోవడం జరిగింది. త్వరలో పాడేరు ఐటీడీఏ డివిజన్ కు సంబంధించి సూపర్వైజర్ సంఘాన్ని ఎన్నుకుంటామనిఈసందర్భంగా ప్రకటించారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రతినిధులు కుసుమకుమారి, సిహెచ్ రాఘవ, కె.అమ్మాజీ, వై.గౌతమి, బి.ఈశ్వరి, కె.పోతురాజు, వై.రామలక్ష్మి, పి.చిన్న, సీత, టి.సత్యవతి, పి.అరుణలత, ఎన్.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న సాక్షిగా అసత్యాలు

**– ప్రసాదంలో కల్తీ నెపంతో రాజకీయం చేయడం తగదు**
**– మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి**



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి సాక్షిగా అధికారం పార్టీ నాయకులు అసత్యాలు వలుకుతున్నారని, ప్రసాదంలో కల్తీ నెపంతో రాజకీయం చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదు అని అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు శనివారం అనపర్తి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాసూర్యనారాయణ మాట్లాడుతూ తిరుమలపవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వెంకటేశ్వర స్వామి వైభవాన్ని, టిటిడి ఔన్నత్యాన్ని, కేవలం రాజకీయ దుర్బుద్ధితో కావాలని జంతువుల కొవ్వు కల్తీ జరిగినట్టుగా, ఆకల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టు ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు తిరుమల లడ్డూను, వేంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చేశారని, అందులకు ప్రాయశ్చిత్తంగా చంద్రబాబు నాయుడు పాపాన్ని ప్రక్షాళన చేయాలని మా అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారము ఈరోజు ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి వారి సతీమణి ఆదిలక్ష్మి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు) గారు, అనపర్తి టౌన్ అధ్యక్షులు మురళి గారు, సర్పంచ్ వారా కుమారి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు వైసిపి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాకినాడ నగర పాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ నగరపాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమం శనివారం స్థానిక భానుగుడి సెంటర్లోని పాత 'మీ సేవ'లో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.ప్రియంవద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘ సభ్యులు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహార పదార్థాలు తయారు చేసి, సుమారు 50 రకాల వంటకాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీఆర్వో కె.శైలజ, సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ఆర్పీలు, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

అనపర్తి, మేజర్ న్యూస్ : నేడు సమాజంలో సైబర్ నేరాలు అధికమవుతున్నాయని సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అనపర్తి సిఐ శివ గణేష్, ఎస్సై శ్రీను నాయక్ అన్నారు. అనపర్తి గ్రామంలో టి ఎ ఆర్ స్కూల్లో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ మీకు తెలియని నెంబర్లనుండి ఫోన్ కాల్స్ వచ్చిన, ఎవరైనా ఓటిపి చెప్పమన్న ఎవరూ స్పందించవద్దని, ఓటిపిలు చెప్పడం వల్ల సైబర్ నేరగాళ్లు దోపిడీలకు పాల్పడుతున్నారని అన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లు వాడకం తగ్గించి, చదువుపై దృష్టి పెట్టాలని అన్నారు. మీరు లక్కీ డ్రాలో గెలుపొందారని మీ సెల్ కు ఓటిపి వస్తుందని అది చెప్పమని సైబర్ నేరగాళ్లు తెలివితేటలుగా మిమ్మల్ని మబ్బి పెట్టేందుకు అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంటారని వాటిని ఎవరు నమ్మవద్దని అన్నారు. అలాగే ఈ సైబర్ నేరాలపై తమ తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు అవగాహన కల్పించాలని అన్నారు. స్కూల్ కరెస్పాండెంట్ టి.అప్పారెడ్డి మాట్లాడుతూ పోలీసు అధికారులు తెలిపిన విషయాలను విద్యార్థులందరూ పరిగణలోకి తీసుకొని అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# అప్రమత్తత ముందు జాగ్రత్త చర్యలతో పక్షవాతాన్ని జయించవచ్చు

**- పక్షవాతం నివారణకు క్రమంతప్పని వ్యాయామం, పోషకాహారం తప్పనిసరి**

**- క్రమం తప్పకుండా చేసే ఆరోగ్య పరీక్షలు పక్షవాతాన్ని దూరం చేస్తాయి**

**- లక్షణాలు కనిపించిన గంటలోపు వైద్యం అందించాలి**

**- డాక్టర్ శ్రీ రాజేశ్వరి సలాది**



**పెరవలి,మేజర్‌న్యూస్ :** పక్షవాతం (పారాలిసిస్) యొక్క అత్యంత సాధారణ లక్షణాలు దుస్సంకోచాలు,చేతులు మరియు కాళ్ళలో సంచలనాన్ని కోల్పోవడం,కండరాల పనితీరు తగ్గడం మరియు మాట్లాడే సామర్థ్యం కోల్పోవడం పారాలిసిస్ అనేది శరీరంలో ఒక భాగం పని చేయడం ఆపేయడం లేదా హఠాత్తుగా కదలికలు కోల్పోవడం. ఇది ప్రధానంగా నాడీ వ్యవస్థపై దెబ్బతగలడం వల్ల సంభవిస్తుంది. ఇది తాత్కాలికం లేదా శాశ్వతం కావచ్చు. కొన్నిసార్లు శరీరంలో ఒక భాగం పని చేయకపోవడం లేదా కదలిక లేకపోవడం జరుగుతుంది అని డాక్టర్ శ్రీ రాజేశ్వరి సలాది అన్నారు. సెప్టెంబర్ 28వ తేదీ శనివారం మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ పక్షవాతం రావడానికి అనేక కారణాలు ఉన్నాయని కానీ రాకుండా చేయాలంటే క్రమం తప్పని వ్యాయామం, పోషకాహారం తీసుకోవడం ,క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవడం, ముఖ్యం అన్నారు.అనుకోకుండా వ్యాధి లక్షణాలు కనిపిస్తే మొదటి గంటలోపు వైద్య చికిత్స అందించడం తో పక్షవాతాన్ని జయించవచ్చు అన్నారు. ముఖ్యంగా పక్షవాతం రావడానికి అనేక కారణాలు ఉన్నాయని వాటిని జాగ్రత్తగా గమనించి వెంటనే స్పందించి సమీపంలోని వైద్యుల్ని సంప్రదించాలి అన్నారు. నరాల బలహీనత చేతులు, కాళ్లు, లేదా ముఖంలో బలహీనత.నొప్పి లేకపోయినా శరీర భాగం మణగకపోవడం: సంచలనాన్ని కోల్పోవడం.మాట్లాడడంలో ఆటంకాలు రావడం లేదా నోరు సరిగ్గా నడవకపోవడం పక్షవాత లక్షణాలుగా చెప్పవచ్చు అన్నారు.చూపు సమస్యలు ఒకే కంటితో లేదా రెండు కళ్లతో కూడా చూడడం కష్టంగా అనిపించడం. నడవడం, కూర్చోవడం లేదా నిలబడడంలో సమస్యలు.దృష్టి మరియు వినికిడి లోపాలు: వేరే అంగాల ప్రభావంకూడాకొన్నిసార్లు కనిపించవచ్చు. పారాలిసిస్ కారకాలు రక్తం నాడి రహితమై మస్తిష్కంలోకి సరఫరా కాకపోవడం. తీవ్రమైన తలనొప్పులు నరాలపై మచ్చలు రావడం లేదా వాటికి నష్టం కలగడం.మస్తిష్క వ్యాధులు: నరాల వ్యవస్థలో తారలు కాపాడే కణజాలం క్షీణించడం.రక్తనాళం సమస్యలు: రక్తం సరఫరా అవ్వకపోవడం వల్ల కదలికలు కోల్పోవడం.మెదడు లేదా వెన్నుపూసపై గాయాలు పడడం అనేవి పెరాల్సిస్ రావడానికి ప్రధాన లక్షణాలుగా చెప్పవచ్చు. పారాలిసిస్ నివారణ లోపోషకాహారం అనేది చాలా ముఖ్యమైన అంశం. సరైన పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవడం ముఖ్యం. విటమిన్లు, మినరల్స్, మరియు ఆరోగ్యకరమైన ఫ్యాట్స్‌తో కూడిన ఆహారం శరీరాన్ని బలంగా ఉంచుతుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం శరీరాన్ని చురుకుగా ఉంచి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. యోగా,వాకింగ్,లేదాస్విమ్మింగ్‌లాంటి వ్యాయామాలు ఎంతగానో సహాయపడతాయి.బిపి (రక్తపోటు) అదుపులో ఉంచుకుంటే పక్షవాతాన్ని సగం జయించినట్టే లెక్క అని డాక్టర్ శ్రీ రాజేశ్వరి సలాది అన్నారు. అధిక రక్తపోటు స్ట్రోక్‌కు కారణం కావచ్చు. కాబట్టి రక్తపోటు నియంత్రణ చాలాముఖ్యం.మధుమేహం నియంత్రణ లో ఉంచుకోవడం అత్యంత ఆవశ్యకత అన్నారు. మధుమేహం ఉన్నవారు రెగ్యులర్‌గా తనిఖీ చేయించుకోవడం ద్వారాసమస్యలు అధిగమించవచ్చు అన్నారు.పొగ తాగడం మానడం ద్వారా కూడా పక్షవాతాన్ని నివారించవచ్చు. పొగ తాగడం రక్తనాళాల్లో గడ్డలు ఏర్పడే ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి పొగ తాగడం మానడం ఉత్తమం.పారాలిసిస్ చికిత్సలో ఫిజియోథెరపీ అనేది కీలకమైన ప్రక్రియ అన్నారు.ఇది ముఖ్యమైన చికిత్సాపద్ధతి. ఫిజియోథెరపిస్టులు శరీరంలో కదలికలను పునరుద్ధరించడానికి ప్రత్యేక వ్యాయామాలు సూచిస్తారు. క్రమంగా ఈ వ్యాయామాలు శరీరాన్ని మళ్ళీ కదలికలతో అనుసంధానం చేయడానికి సహాయపడతాయి.రక్తం గడ్డకట్టకుండా ఉంచడానికి మరియు రక్త ప్రసరణను మెరుగుపరచడానికి వైద్యులు కొన్ని ఔషధాలను సిఫారసు చేస్తారు అన్నారు.కొన్నిసార్లు మెదడు లేదావెన్నుపూసలో జరిగిన గాయాలు లేదా గడ్డలు తొలగించడానికి శస్త్రచికిత్స అవసరం అవుతుంది.శస్త్రచికిత్స తర్వాత శరీర పనితీరు మెరుగుపడే అవకాశం ఉంది అన్నారు. పక్షవాతంలో కీలకమైన అంశం పునరావాసం (రిహాబిలిటేషన్) అన్నారు.పారాలిసిస్ అనంతరం శరీరంలోని తారసపడినభాగాలను పునరుద్ధరించడానికి ఫిజియోథెరపీతో పాటు, వ్యాయామం, ధైర్యం, మరియు మానసికంగా బలంగా ఉండడం అవసరం అన్నారు.నివారణకు ముందు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పారాలిసిస్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు అన్నారు.ఎంత త్వరగా చికిత్స చేస్తే, అంత త్వరగా శరీర పనితీరు పునరుద్ధరించుకోవచ్చు.క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించడం కూడాచాలాముఖ్యం,ముఖ్యంగా రక్తపోటు, కొలెస్ట్రాల్, మరియు మధుమేహం ఉన్నవారు తప్పనిసరిగా తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు.

## రాజవొమ్మంగిలో మన ఇల్లు మన గౌరవం



**రాజవవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగిలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం పై అధికారులు లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక గ్రామ సచివాలయం వద్ద గ్రామ సర్పంచ్ గొల్లపూడి రమణి ఆధ్వర్యంలో అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొని లబ్ధిదారులకు సలహాలు సూచనలు అందజేశారు. రాజవొమ్మంగి మండలంలో మన ఇల్లు మన గౌరవం అనే కార్యక్రమం ప్రతి గ్రామ పంచాయతీ నందు పి ఎం ఏ వైస్కీము నందుగృహము మంజూరైన లబ్ధిదారులకుగ్రామసభ నిర్వహించడం జరిగినదని హౌసింగ్ డిఈ వెంకట్రాజు అన్నారు.సచివాలయ మండల స్థాయి స్పెషల్ ఆఫీసర్లు, హౌసింగ్,సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రభుత్వంఇచ్చిన ఈగొప్ప సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు గృహములను 2025 మార్చి 31 కుపూర్తి చేసుకోవాలన్నారు. లబ్బర్తి ఎంపీటీసీ, మండల టిడిపి అధ్యక్షులుగొల్లపూడి పెద్దిరాజు, బిజెపి అధ్యక్షులు చిల్లా శ్రీనివాస్, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, హౌసింగ్ సచివాలయ సిబ్బంది, లబ్ధి దారులు ఉన్నారు.

## కాకినాడ నగరంలో "సైక్లాథాన్"

**- జెండా ఊపి ప్రారంభించిన నగరపాలక సంస్థ కమిషనర్ భావన**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం కాకినాడ నగరంలో సైక్లాథాన్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రాజా ట్యాంక్ నుంచి జేఎన్టీయూ కళాశాల వరకు జరిగే ఈసైక్లాథాన్‌ను కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన, ఐఏఎస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ సైకిల్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. సుమారు 200 మంది వరకు ఈ ర్యాలీలో పాల్గొన్నారన్నారు. ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు నిర్వహించే ఈ స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో సుమారు ఇప్పటి వరకు అనేక కార్యక్రమాలను నిర్వహించామని, రాబోయే రోజుల్లో కూడా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు. కాకినాడ నగరంలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సైకిల్ ట్రాక్‌ను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలనికోరారు. ఈకార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్వైజర్లు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలులో కమిషనర్ తీరుపై కౌన్సిలర్లు ఆగ్రహం





**- నగర పంచాయతీ సమావేశం బహిష్కరణ**

**గొల్లప్రోలు,మేజర్‌న్యూస్ :** గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో నిర్వహించేఅభివృద్ధి పనులకు సంబంధించి కమిషనర్ రవికుమార్ ప్రోటోకాల్ పాటించకుండా చైర్ పర్సన్ ని కౌన్సిల్ సభ్యులను అవమానపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించారు. గొల్లప్రోలు నగర పంచాయతీ సమావేశం శనివారం చైర్ పర్సన్ గండేటి మంగతాయారు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ఎజెండాలో అంశములను చదువుతుండగా పలువురు సభ్యులు అడ్డుకొని కమిషనర్ ప్రోటోకాల్ ఎందుకు పాటించడం లేదో తెలపాలని ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు. పట్టణ పరిధిలో వీధిదీపాలు ఏర్పాటుకు జూలై నెల సమావేశంలో తీర్మానం చేశామని, గత ఏడాది కాలం నుండి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆయా సమావేశంలో కోరుతూ వచ్చామన్నారు. ఇటీవల వీధి దీపాలు కొనుగోలు చేసి ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్నప్పుడు కౌన్సిలర్లకు ఎందుకు సమాచారం అందివ్వలేదని నిలదీశారు. పలువురు కౌన్సిలర్లు సమావేశంలో ప్రోటోకాల్‌పై కమిషనర్‌కు అవగాహన లేదని ఆరోపించారు అలాగే కమిషనర్ ఉద్దేశపూర్వకంగా కావాలని కౌన్సిలర్లను అవమానపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

4వ కౌన్సిలర్ బెందుకుర్తి సత్తిబాబు మాట్లాడుతూ స్థానికంగా అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసిమెలసి ఉంటామని అటువంటివారి మధ్యపార్టీ పరంగా విభేదాలు సృష్టించేందుకు కమిషనర్ రవికుమార్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.కౌన్సిలర్‌తో పనిలేనప్పుడు సమావేశం ఏర్పాటు చేయవలసిన అవసరం లేదన్నారు. దీనిపై కౌన్సిల్ సభ్యులు మూకుమ్మడి రాజీనామాలు చేస్తామన్నారు. సీనియర్ కౌన్సిలర్ గంటా అప్పలస్వామి మాట్లాడుతూ కమిషనర్ రవికుమార్ కి పట్టణ ప్రజా సమస్యలపై అవగాహన లేదన్నారు.

## గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్:** మన ఇల్లు -మనగౌరవంలో భాగంగా శనివారం టీ.నర్సాపురంలో గ్రామసభ జరిగింది. ఈ సభలో బిజెపిజిల్లా నాయకులు చాట్రాతి యుగంధర్ మాట్లాడుతూ గ్రామాల్లో పెండింగ్‌లోఉన్నఇళ్లనిర్మాణం ప్రారంభించారని,తక్షణమే పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంపట్ల అధికారులు తక్షణమే స్పందించాలన్నారు .ప్రజలు కూటమికి అధికారం ఇచ్చారని వారి న్యాయం చేసేందుకు నిరంతరం శ్రమిస్తామన్నారు. ఇళ్లుపూర్తి చేసిన వారికి బిల్లులు కూడా సకాలంలో ఇస్తామని అధికారులు తెలిపారు. ఈ గ్రామ సభలో టీ.నరసాపురంలోని హిందూ స్మశానవాటికను అభివృద్ధి పరచాలని, అక్కడ షెడ్డు మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు వినతిపత్రం ఇచ్చారు. సరైన కారణం లేకుండా విధులను తొలగించిన ఆశవర్కర్ లక్ష్మి మంగను తిరిగి తీసుకోవాలని గండిగూడెం గ్రామ ప్రజలు ఆశ వర్కర్ల యూనియన్ వేరువేరుగా వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాలేటీ సత్యనారాయణ సిహెచ్ నవీన్ సర్పంచ్ సునంద ఎండిఓ మంగకుమారిసెక్రెటరీలక్ష్మీనారాయణహౌసింగ్‌పాల్గొన్నారు.

# భారీగా చోరీ సొత్తు స్వాధీనం








కాకినాడ,మేజర్‌న్యూస్ ప్రతినిధి : ఇంటి దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్ జిల్లా ముద్దాయిలు, మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేయడం జరిగిందని కాకినాడ జిల్లా ఎస్పి విక్రాంత్‌పాటిల్ తెలిపారు.వీరి వద్ద నుండి రూ.24.99లక్షల విలువైనచోరిసొత్తు, మోటార్ సైకిల్ దొంగతనం కేసుల్లో రూ.8.90లక్షల విలువచేసే 20మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి విక్రాంత్ పాటిల్ పోలీస్ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. నాలుగు ఇళ్ల దొంగతనం నేరాలలో ఇసుకలేటి మోజేష్ (పాత నేరస్తుడు), ఇసుకలేటి గాంధీ (పాత నేరస్తుడు), రాజమహేంద్రవరానికి చెందిన దొంగ బంగారం కొన్న వ్యక్తి తిపర్తి పురుషోత్తమ రామ్‌కుమార్‌ల నుంచి రూ.19.39 లక్షల విలువ గల 277 గ్రాముల బంగారంను (77 గ్రాములు రికవరీ చేయాల్సి ఉంది), రూ.5.4 లక్షల విలువ గల 6కేజీల వెండిని మోటార్ సైకిల్ ను రికవరీ చేయడం అయినదన్నారు. వీరిలో ప్రధాన నిందుతులు వరసకు అన్న దమ్ములు అయిన ఇసుకలేటి మోజేష్,ఇసుకలేటి గాంధీలు కాకినాడ జిల్లా, ఏలూరు జిల్లాలో రాత్రి సమయంలో ఇంటికి బయట తాళాలు వేసి ఉన్న సదరు ఇళ్ళలోకి దూకి, తలుపులు, తాళాలు బద్దలు కొట్టి దొంగతనాలు చేస్తూ దొంగిలించిన సొత్తును గాంధీకు బావ అయిన తిపర్తి పురుషోత్తమ రామ్‌కుమార్ ద్వారా గుర్తుతెలియని వ్యక్తులకు విక్రయించేవారని తెలిపారు.ఆసొమ్ములను జల్సాలు చేసేవారన్నారు. ఇంటి దొంగతనలలో ప్రధాన ముద్దాయిలు ఏ1,ఏ2,ఏ3లు ఈనెల 28వ తేదిన కాకినాడ రామకృష్ణారావులను మోజేష్ ఇంటి వద్ద రాబడిన సమాచారం మేరకు గుర్తించి అరెస్ట్ చేసివారి నుంచి దొంగిలించిన కొంత సొత్తును మరియు మోటార్ సైకిల్ ను స్వాదిన పరుచుకొని ముద్దాయిలను రిమాండ్‌కు పంపించామన్నారు. 20 మోటార్ సైకిళ్ల దొంగతనాలలో కాకినాడ రాగంపేటకు చెందిన కడగాల యేసు, (పాత నేరస్తుడు), కాకినాడకు చెందిన గొర్రెల దుర్గ ప్రసాద్ (రిసీవర్)ల నుండి 15 కేసులలో రూ.8.90 లక్షల విలువ చేసే 20 మోటార్ సైకిళ్ళు రికవరీ చేసుకోవడం జరిగిందన్నారు.వీరిలో ప్రధాన నిందుతులు కడగాల యేసు కాకినాడ సిటీ,రూరల్ ఏరియాలలో ఇంటి బయట తాళాలు వేసిన మోటారు సైకిళ్లను మారు తాళాలతో దొంగిలించి వాటిని కొయ్య వారి వీధికి చెందిన గొర్రెల దుర్గప్రసాద్ ద్వారా అమ్మి ఆ సొమ్ములతో జల్సాలు చేసేవాడన్నారు. మోటార్ సైకిళ్ల ప్రధాన ముద్దాయిలు ఇద్దరిని 28 తేదిన కొత్త కాకినాడశివారులో అరెస్ట్ చేసి వారి నుంచి దొంగిలించిన మోటారు సైకిళ్లు రికవరీ చేసి ముద్దాయిలను రిమాండ్‌కు తరలించామన్నారు.వీరిని చాకచక్యంగా పట్టుకొని రికవరీ చేయటంలో ప్రత్యేక కృషి చేసిన అడిషనల్ ఎస్.పి. (పరిపాలన) భాస్కరరావు, డీఎస్ పి.రఘువీర్ విష్ణు, ఎస్‌బి డీఎస్ పి.సి.హెచ్.శ్రీరామ కోటేశ్వరరావు, క్రైమ్ ఇన్స్పెక్టర్ వి.కృష్ణ, కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చైతన్య కృష్ణ, టు టౌన్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, క్రైమ్ సబ్‌ఇన్స్పెక్టర్ వినయ్ ప్రతాప్ లను క్రైమ్ సిబ్బంది గోవిందరావు, పుల్లయ్య,ధనరాజు,చిన్న,వర్మసత్యమూర్తి,మౌళి,నాయుడు,ఐటీ కోర్ సిబ్బంది ప్రసాద్,స్వామిలను ఎస్పి విక్రాంత్ పాటిల్ అభినందించినారు. పోలీస్‌వారి సర్వీసులను వినియోగించుకొని,నేరాలను నియంత్రించడంలో సాంకేతికతను వాడుకోవాలని సూచించారు.


## నిర్మాణంలో ఉన్న ఇళ్లను త్వరితగతిని పూర్తి చేయాలి

రామచంద్రపురం,మేజన్‌న్యూస్ : జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను త్వరితగతిని పూర్తి చేయాలని హౌసింగ్ అధికారి భీమశంకరం తెలిపారు. 23వ వార్డులో కౌన్సిలర్ మున్సిపల్ చీఫ్ విప్ సాయి ప్రసాద్ వాడ్రేవు ఆధ్వర్యంలో శనివారం హౌసింగ్ లబ్ధిదారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న హౌసింగ్ అధికారి మాట్లాడుతూ వచ్చే సంవత్సరం మార్చి నెలాఖరులోగా నిర్మాణాలను పూర్తి చేయని వారికి పీ.ఎం.ఏ.వై. 1.0 క్రింద మంజూరైన గృహాలకి ఈ పథకం వర్తించదని అన్నారు. సొంత నిధులతో కట్టుకోవాలి అని తెలిపారు. అందుకని పురోగతిలో ఉన్న గృహాలను ఆరు నెలల్లోగా పూర్తి చేయడానికి ప్రయత్నించాలని ఆయన చెప్పారు. కాగా వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ తాను ఈ వార్డులో 33 మందికి జగనన్న కాలనీలో ఇళ్లస్థలాలు అందజేశానన్నారు. ఇందులో 28 మంది ఇళ్ళ నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. కాగా పదవ సచివాలయ పరిధిలో 68 మంది లబ్ధిదారులు ఉన్నారన్నారు. ఇందులో 8 మంది లబ్ధిదారులకు ఫిల్లింగ్ కూడా జరగలేదని తెలిపారు. కాంట్రాక్టర్ ద్వారా కట్టించుకుంటున్న లబ్ధిదారులు తొందరగా నిర్మాణాలు పూర్తి చేయించవలసిన బాధ్యత వారిపై ఉందని తెలిపారు. లే అవుట్‌లు మరియు సొంత స్థలాలలో ఇళ్లను నిర్మిస్తున్న లబ్ధిదారుల ఆప్షన్ 1 & 2 విధానం కోసం ప్రభుత్వం 'మన ఇల్లు మన గౌరవం' అనే కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు హౌసింగ్ అధికారులు తెలిపారు. లబ్ధిదారులు కూడా వారు ఇళ్ళ నిర్మాణ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. లబ్ధిదారుల సమస్యలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఎమినిటీస్ కార్యదర్శి సిరీష, కూటమి నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డు అపవిత్రం చేసిన ఘనత జగన్‌దే

**- పౌష్టికాహార మహోత్సవాలలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** వందరోజుల ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అభివృద్ధిని చూస్తే మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నామనే భావన అందరిలో కలుగుతుందని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక వికర్స్‌కాలనీనాన్నకళ్యాణ మండపం లో మహిళా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన సామూహిక శ్రీమంతం, పౌష్టికాహార పంపిణీ, మిషన్ వాత్సల్య పథకం ద్వారా లబ్ధిదారులకు అందించే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల కూటమి ప్రభుత్వం ఏర్పడే నాటికి ఖాళీ ఖజానాతో పాలన మొదలు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కనీసం జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన చంద్రబాబు తన అనుభవాన్ని అంతా జోడించి సకాలంలో జీతాలు చెల్లించడంతోపాటు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే దిశగా పాలన కొనసాగిస్తున్నారన్నారు. పవిత్రమైన తిరుమల లడ్డు ప్రసాదాన్ని సైతం కల్తీ చేసిన ఘనత జగన్‌కి దక్కుతుందన్నారు. ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాలతో పాటు బాలింతలకు, చిన్నారులకు ఆయనసొంత నిధులు 30వేల రూపాయలు వెచ్చించి వివిధ రకాల పౌష్టికాహారం బొలిశెట్టి శ్రీనివాస్ అందజేశారు. మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ప్రభుత్వ నిధులు4,వేలరూపాయలుచొప్పున అందజేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి, బిజెపి ఇన్చార్జ్‌ఈతకోటతాతాజీ, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, కూటమి నాయకులు అడబాలనారాయణమూర్తి,పాలూరి వెంకటేశ్వర రావు, పట్నాల రాంపండు, పుల్లా బాబి, గుండుమోగుల సురేష్, పైబోయిన వెంకటరామయ్య, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులు గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

**-ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్**

**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలో లబ్ధిదారులు తమ గృహాలను వేగంగా నిర్మించుకోవాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. శనివారం మండలంలోని సారవ గ్రామం, నర్సాపురం మండల కార్యాలయంలలో గృహనిర్మాణశాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన, అవగాహన సమావేశానికి ఎమ్మెల్యే నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో ఇళ్ళు నిర్మించుకునే లబ్ధిదారులు, తమ ఇళ్లను వచ్చే సంవత్సరం మార్చి నెల ఆఖరు నాటికి పూర్తి చేసుకువాలని అన్నారు. గృహ నిర్మాణ శాఖ వారు అందించే సహకారం కాకుండా, డ్వాక్రా సంఘాల సభ్యులకు మెప్మా వారు డ్వాక్రా సభ్యులకు అతి తక్కువకు స్త్రీ నిధిపథకం ద్వారా అందించే ఆర్థిక సహకారన్ని కూడా వినియోగించు కోవాలని అన్నారు. కాలనీలలో మట్టి పూడిక పనులను ప్రభుత్వం చేపట్టే ప్రక్రియను కూడా పరిశీలన చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సారవ గ్రామ సర్పంచ్ కైల లావణ్య, ఎంపీడీవో వీరభద్రరావు, గృహ నిర్మాణశాఖ డి.ఇ.పి.వెంకటేశ్వరరావు, రూరల్ ఏ.ఇ.రవీంద్ర, అర్బన్ ఏ. ఇ.నరేష్, టిడిపి నర్సాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమ, వలవల నాని,కోటిపల్లి వెంకటేశ్వరరావు, సర్పంచ్ తిరుమాని వెంకటరాజు,గన్నాబత్తులదుర్గాప్రసాద్,గంటా కృష్ణ,కడలి పెద్దిరాజు, కైల సతీష్ మరియు జనసేన, టిడిపి,బిజెపినాయకులు పాల్గొన్నారు.

## మోడల్ పట్టణంగా నూజివీడు

**- పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : మంత్రి పార్థసారథి**

**నూజివీడు,మేజర్ న్యూస్:** నూజివీడు పట్టణాన్ని సుందరీకరణలో మోడల్ పట్టణంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు పట్టణ శుద్ధీకరణకు నగర వీధులు పరిశుభ్రత కోసం రూ.32 లక్షలుతో ఎసిఈ కంపెనీ క్రేన్ కొనుగోలు చేసిన క్రేన్ ను మంత్రి పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, సిబ్బందితో మంత్రి సమీక్షించారు. పట్టణంలో ప్రతిరోజు పారిశుధ్య పనులను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. రోడ్లపై ఎక్కడా చెత్త లేకుండా ఉదయమే పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేయాలన్నారు. డ్రైన్లలో పూడిక తీసి,మురుగునీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. దోమల నిర్మూలనకు ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేయాలన్నారు. ఇక నుండైనా అందరూ కలిసి అంకితభావంతో పట్టణ అభివృద్ధి కోసం పని చేయాలని ఆదేశించారు.

శానిటేషన్ ఇన్స్పెక్టర్,శానిటేషన్ మేస్త్రీలపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని దాన్ని సరిజేసుకొని నిబద్ధతతో పనిచేయాలని, లేని పక్షములో చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. పట్టణంలో శానిటేషన్ విషయంలో ఏమాత్రం అలసత్వంచేసిన ఉపేక్షించేదన్నారు.